www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 28 మే 2023
5
వైఎస్ఆర్



వీరేశలింగం చిత్రపటానికి నివాళి

ప్రజాశక్తి - కడప అర్బన్

నవయుగ వైతాళికుడు సంఘసంస్కర్త కందుకూరి వీరేశ లింగం వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, నగర అధ్యక్ష, కార్యదర్శులు షాకీర్, ఓబులేసు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడారు. స్త్రీ విద్యను ప్రోత్సహించి వివంతు వివాహాల కోసం పోరాడారని తెలిపారు. బాల్య వివాహాలకు, వరకట్న వేధింపులకు వ్యతిరేకంగా పోరాడారని చెప్పారు. మహిళల అభ్యున్నతికి, హక్కుల కోసం మహిళలు పోరాడాలని పిలుపు నిచ్చారు.



నివాళులర్పిస్తున్న డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు



'ఉపాధి' చట్టానికి తూట్లు



కూలీలకు తప్పని వేసవి తిప్పలు
వసతుల కల్పనలో అధికారుల విఫలం
అలవెన్సులు గాలికి, కూలిలో కోత..
అరకొరగా పనుల కల్పన
ఇబ్బందుల్లో కూలీలు

ప్రజాశక్తి - చాపాడు

ఉపాధి కూలీలకు ఎండ తిప్పలు తప్పడం లేదు. అందుకు అనుగుణంగా అలవెన్సులు, నీడ తీరేందుకు వసతి కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారు. కేంద్రంలోని బిజెపి సర్కారు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాల్ని చాప కింద నీరులా సాగిస్తూనే ఉంది. ఇందులోభాగంగా ఉపాధి హామీ కూలీలకు వసతుల కల్పన కింద ఇవ్వాల్సిన నగదు తదితర సదుపాయాలకు ఎగనామం పెట్టింది. ఇందులో టెంటు, తాగునీరు, మజ్జిగ, గడ్డపారలు, తట్ట బుట్ట, వేసవి అలవెన్స్, మెట్ల తొలగింపు తదితర సదుపాయాలకు ఇవ్వాల్సిన సుమారు రూ.60పైగా నిలిపేసింది. ఫలితంగా ఉపాధి కూలీలు ఎండల నుంచి ఉపశమనం లభించకపోవడంతో నిర్దేశిత కొలత పరిమాణంలో పనుల్ని చేయడం లేదనే పేరుతో సగానికిపైగా కోత విధిస్తుండటంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని చెరువుల్లో, వంకలలో, పంట కాలువలలో ఉపాధి కూలీలకు వసతుల కల్పనలో ఉపాధి యంత్రాంగం విఫలమైంది. మండలంలోని 22 పంచాయతీల పరిధిలోని 148 ప్రదేశాల్లో శనివారం ఉపాధి హామీ పనులు చేపట్టారు. ఇందులోభాగంగా 3983 మంది హాజరయ్యారు. పని ప్రదేశంలో ఎక్కడా టెంటు ఏర్పాటు లేదు. పని ప్రదేశాలకు సమీపంలో ఉన్న మట్టి పుట్టలు, కంప చెట్లు ఆధారం అవుతున్నాయి. చాలా మంది కూలీలు ఎండ తీవ్రతకు అస్వస్థతకు గురి అవుతున్నారు.

పని దినాల్లోనూ కోత..

కేంద్రంలోని బిజెపి సర్కారు ఉపాధి పనుల్లో పారదర్శకత పేరుతో తెచ్చిన టిసిఎస్ నుంచి ఎన్ఐసి సాఫ్ట్‌వేర్ కొత్త డిమాండ్ పొందిన ఉపాధి కూలీల వారంలో నాలుగు రోజుల పనులకు హాజరై మిగిలిన రెండు రోజులు వెళ్లకపోతే వారం రోజులపాటు ఉపాధి కల్పించినట్లు జమ చేసుకుంటోంది. ఫలితంగా డిమాండ్ పొందిన కూలీలు రెండు రోజుల ఉపాధిని వదులుకోవాల్సిన దుస్థితి దాపురించింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వం వేసవి అలవెన్సులు, పనికి వెళ్లిన రోజుల మాత్రమే నమోదు అయ్యేది. ఉపాధి కూలీ సగానికి పరిమితమైంది. పని ప్రదేశాల్లో కూలీల సంరక్షణ ఉద్దేశించిన నగదు పాయాలు కల్పనకు తుంగలో తొక్కింది. ఫలితంగా కూలి రూ.200 మించి పడడం లేదు. దీనికి తోడు ఉపాధి కూలీల వసతుల కల్పనకు ఇవ్వాల్సిన రూ.87 అలవెన్స్‌ను ఉపసంహరించుకుంది. గతంలో ఉపాధి కూలీలకు రూ.30 వేసవి అలవెన్స్, మేట్ అలవెన్స్ రూ.27, తాగునీటికి రూ.ఐదు, గడ్డపారకు రూ.15, తట్ట బుట్టకు రూ.ఐదు, మజ్జిగకు రూ.ఐదు చొప్పున చెల్లించడం తెలిసిందే. టిసిఎస్ సాఫ్ట్‌వేర్ నుంచి కేంద్రం ఎన్ఐసి సాఫ్ట్‌వేర్‌కి మారడంతో కల్పింపులకు దిగడం ఆందోళన కలిగిస్తోంది. వేసవి అలవెన్స్ రూ.23 ఇస్తున్నట్లు చెబుతున్నప్పటికి ఐదు గంటలపాటు పని చేస్తేనే ఇస్తామని మెలిక పెట్టడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఫలితంగా వేసవి అలవెన్స్ పొందే అవకాశం లేకుండా పోయిందనే వాదన వినిపిస్తోంది. తాగునీటికి, మజ్జిగకు, గడ్డపారకు, తట్ట బుట్టకు 5 రూపాయల చొప్పున ఇవ్వాల్సిన అలవెన్స్‌కు తుంగలో తొక్కింది.

పుట్టలు, చెట్లే టెంట్లుగా...

ఉపాధి ప్రదేశాల్లో టెంట్లు ఏర్పాటు చేయకపోవడంతో కూలీలకు కంపచెట్లు, మట్టి పుట్టలు ఉపశమన కేంద్రాలుగా మారడం ఆందోళన కలిగిస్తోంది. సుమారు 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్న నేపథ్యంలో ఎండల నుంచి ఉపశమనం పొందడానికి కంపచెట్ల నీడన స్పందించడం గమనార్హం. ఇటీవల ద్వారకానగరం వంకలో పని చేసిన జంగా సుబ్బమ్మ అనే మహిళ ఎండలో ఉపాధి పని చేసి ఇంటికి వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురై ప్రస్తుతం చికిత్స పొందుతోంది. మండలంలో కనిష్ఠంగా రూ.160 నుంచి గరిష్ఠంగా రూ.235 వరకు పడుతుండడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఏటా 15 శాతం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి కూలి రూ.500కు పెరగాల్సి ఉంది. వాస్తవంలో సగటు కూలిని పరిశీలిస్తే రూ.220 మించి పడడం లేదని తెలుస్తోంది. ఉపాధి పనుల కోసం ఇంటి నుంచి సుమారు 2కిమీ నడిచి వెళ్ళాల్సి వస్తున్నది. 5 కిమీ దూరం దాటితేనే రవాణా సౌకర్యం కల్పిస్తున్నారు.

ఉపాధి పనులే జీవనాధారం...



ఉపాధి పనులే ఆధారంగా బతుకుతున్నాం. నిత్యావసరాల ధరల పెరుగుదలకు అనుగుణంగా కూలిని పెంచాలి. పెరుగుతున్న ధరలతో బతుకడం కష్టంగా మారింది. వేసవిలో వ్యవసాయ పనులు లేకపోవడంతో ఉపాధి హామీ పనులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నా. **- ఓబుళమ్మ, ఉపాధి కూలీ, విశ్వనాథాపురం.**

ఉపాధిని బలోపేతం చేయాలి



ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో పేద, మధ్యతరగతి ప్రజలు వేసవిలో పూర్తిగా ఉపాధి పనులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఇటువంటి పథకాన్ని మరింత పటిష్ఠంగా అమలు చేయడం ద్వారా కొనుగోలు శక్తి పెరుగుతుంది. ఫలితంగా జీవన ప్రమాణాలు మెరుగుపడే అవకాశం ఉంది. ఉపాధి పనుల దగ్గర వసతులు కల్పించాలి. దీంతో ఉపాధి కూలీని పెంచుకునే అవకాశం ఉంటుంది.

- శివకుమార్, జిల్లా అధ్యక్షులు, వ్యవసాయ కార్మిక సంఘం.



పంటకాలువలలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

ఎంపీ అవినాష్‌రెడ్డిని అరెస్టు చేయడంలో సిబిఐ వైఫల్యం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - కడప అర్బన్

నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనాన్ని రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ చేతుల మీదుగా ప్రారంభించాలని, వివేకా హత్య కేసులో విచారణ ఎదుర్కొంటున్న అవినాష్‌రెడ్డిని సిబిఐ అరెస్టు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని సిపిఐ రాష్ట్ర కార్య దర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ పార్లమెంట్ భవాన్ని ప్రారంభించడమంటే ప్రజాస్వామ్యాన్ని కించపరచడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రపతిని బిజెపి ప్రభుత్వం అవమానిస్తుందని పేర్కొన్నారు. ప్రధాన మంత్రిచే ప్రారంభించడాన్ని దేశంలోని 21 రాజకీయ పార్టీలు స్పష్టంగా వ్యతిరేకిస్తున్నా ఏ మాత్రం వెనక్కు తగ్గకుండా మోడీతో ప్రారంభించేందుకు సిద్ధం కావడం శోచనీయమని తెలిపారు. సిఎం జగన్ మోహన్‌రెడ్డి, ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు మోడీకి భయపడి బల పరుస్తున్నారని విమర్శించారు. దేశంలో సిబిఐ,ఈడి, ఇన్‌కంట్యాక్స్, గవర్నర్ వ్యవస్థల స్వాతంత్ర్య ప్రతిపత్తిని దెబ్బతీస్తూ వాటివిలువలను దిగజారుస్తున్నారని మండిపడ్డారు. వివేకా హత్య కేసులో సిబిఐ ఎంపి అవినాష్‌రెడ్డిని అరెస్టు చేయలేక గెస్టు హౌస్‌లో కూర్చుని గడ్డిపీకిందా అని ఎద్దేవ చేశారు. మోడీ, అమిత్‌షా సిబిఐని స్వయప్రతిపత్తిలేని సంస్థగా, జేబు సంస్థగా దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. సమావేశంలో సిపిఐ జిల్లా,నగర కార్యదర్శులు చంద్ర, వెంకటశివ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

పార్లమెంట్ భవనాన్ని రాష్ట్రపతిచే ప్రారంభించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

ప్రజాశక్తి - కడప అర్బన్

నూతన పార్లమెంట్ భవనం రాష్ట్రపతి చేతుమీదుగా ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పాత బస్టాండ్ లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుడుతూ కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సి.పి.ఎం. కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ. ఈనెల 28న దేశ ప్రధాని కొత్త పార్లమెంటును ప్రారంభించడం భారత రాజ్యాంగం ఆర్టికల్ 79 ప్రకారం విరుద్ధమని తెలిపారు. ప్రధానమంత్రి మెజార్టీ పార్లమెంటు సభ్యుల పాలక పక్షానికి మాత్రమే నాయకుడని, ప్రతిపక్షాల తరపున కేబినెట్ హోదాతో మరో ప్రతిపక్ష నాయకుడు ఉంటారని, ప్రతి పార్టీకి పార్లమెంటరీ పక్ష నాయకుడు ఉంటారని, రాజ్యాంగ రీత్యా చూసిన, పార్లమెంటరీ ప్రజాస్వామ్య రీత్యాచూసిన, కొత్త పార్లమెంటు ప్రారంభోత్సవ అర్హత ఒక్క రాష్ట్రపతికే ఉందన్నారు. నూతన పార్లమెంట్ భవనం ముందు బిజెపి ఎంపీ బ్రిడ్జ్ భూషణ్, అంతర్జాతీయ క్రీడాకారులైన, బంగారు పతకాలు సాధించిన రెజ్లర్ల పై, లైంగిక వేధింపులను వ్యతిరేకిస్తూ న్యాయ పోరాటానికి దిగిన మహిళలకు సిపిఎం. సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఆదాని అవినీతిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ బిజెపి వేయకపోవటానికి కారణం, వచ్చే ఏడాది దేశంలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఆదానీ అవినీతి డబ్బుతో బిజెపి గెలవాలనుకోవడమేనని వారు ఆరోపించారు. దేశ ప్రజల సమస్యలను పక్కదారి పట్టించడానికి రాజులకు మత గురువులు దేవుడిచ్చే హక్కుగా ఇచ్చే రాజదండన్ని చర్చకు పెట్టి చోళుల కాలం నాటి హిందూ రాజ్యం పునర్ నిర్మించాలని బిజెపి కుట్ర చేస్తోందన్నారు.

కుక్కల దాడిలో 4 దుప్పులు మృతి

ప్రజాశక్తి-సిద్ధవటం

కడప జిల్లా సిద్ధవటం మండలంలోని ఎస్.రాజంపేట ఎస్‌సి కాలనీ శివారు రిజర్వ్ ఫారెస్ట్ సమీపంలోని శివారెడ్డి పొలం వద్ద కుక్కల దాడిలో తెల్లవారుజామున నాలుగు పొడదుప్పిలు మృతి చెందాయి. సిద్ధవటం అటవీక్షేత్రాధికారి ప్రసాద్, డిప్యూటీ రేంజర్ ఓబులేసు, ఫారెస్ట్ బీటు అధికారి రాజశేఖర్‌రెడ్డి, ఎబిఒ హైమావతి, అటవీ సిబ్బంది, ప్రొటెక్షన్ వాచర్లు తెలిపిన వివరాల మేరకు...శనివారం తెల్లవారుజామున పొడదుప్పులను కుక్కల మంద తరుముకుంటూ వచ్చి దాడి చేయడంతో ఒక ఆడ జింక దాని మూడు పిల్లలు తీవ్ర గాయాలతో మృతి చెందాయి. విషయం తెలియడంతో సిబ్బందితో కలిసి సంఘటనా స్థలికి వెళ్లి పరిశీలించారు. మృతి చెందిన పొడదుప్పులను సిద్ధవటం అటవీశాఖ కార్యాలయానికి తరలించారు. సిద్ధవటం పశువైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించారు. సాహెబ్‌బావి బేస్ క్యాంపు వద్ద దుప్పులకు ఖననం చేశారు.



గ్రంథాలయంలో నృత్య పోటీలు

ప్రజాశక్తి-పోరుమామిళ్ల టౌన్

స్థానిక గ్రంథాలయంలో వేసవి శిబిరంలో భాగంగా శనివారం విద్యార్థులకు నృత్య పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి అఫ్రిది ఆధ్వర్యంలో జెవివి జిల్లా కార్యవర్గ సభ్యులు గఫార్, ఖాసీమ్‌వల్లి, దాదాపీర్ పుస్తకపఠనంతోపాటు వివిధ రకాల పోటీ పరీక్షలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి శిబిరంలో విద్యార్థులకు వినోదంతోపాటు విజ్ఞాన కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారని చెప్పారు. పుస్తక పఠనంతోపాటు పాటలు, కథలు, పేపర్‌క్రాఫ్ట్, నృత్యం తదితర అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠకులు ప్రసాద్ రెడ్డి, నజిరూన్, నసిమూన్, మోక్షిత, రంగనాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ బిల్లుల స్వీకరణ

కడప : ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ జిల్లా వ్యాప్తంగా విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు యథాతథంగా పనిచేస్తాయని, విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ బిల్లులను విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాల్లో చెల్లించవచ్చు అని జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్. రమణ తెలిపారు. ప్రజలు అవకాశాన్ని వినియోగించుకొని విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

డిప్లొమా కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

కడప : హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ టెక్నాలజీ డిప్లమో కోర్సులో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి వి. భీమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ టెక్నాలజీ వెంకటగిరి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థుల నుంచి 53 సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. తమిళనాడులోని సేలంలో 12 సీట్లకు ఎపి అభ్యర్థులు, కర్నాటకలోని గడగ్‌లో 4 సీట్లకు, ఒరిస్సాలోని బర్గర్‌లో 9 సీట్లకు తెలంగాణా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని తెలిపారు. అభ్యర్థులు పదవ తరగతి లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. వయస్సు 1 -7 -2023 నాటికి బీసీ, జనరల్ కేటగిరీలకు 15 నుండి 23 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వారికి15- 25 ఏళ్ల మధ్య వయస్సు వరకు అనుమతిస్తారని తెలిపారు. జూన్ 26లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

ఘనంగా రాజోలి వీరారెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-వల్లూరు

రాష్ట్ర పరిశ్రమల శాఖ అభివృద్ధి సలహాదారులు రాజోలు వీరారెడ్డి జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రం లోని గణేష్ పురం వద్ద గడికోట చెన్నారెడ్డి ఆధ్వర్యంలో రాజోలి వీరారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజోలి వీరారెడ్డికి ఆయన అభిమానులు ు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజోలి వీరారెడ్డి కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గడికోట యుగంధర్ రెడ్డి, కాల్వ మురళీధర్‌రెడ్డి, గుర్రంపాటి వెంకటసుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, వాసు , కేశవరెడ్డి , అభిమానులు పాల్గొన్నారు.




పుట్టిన రోజు వేడుకలు నిర్వహించుకుంటున్న రాజోలి వీరారెడ్డి

మానవ హక్కుల పరిరక్షణకు కృషి

పోరుమామిళ్ల టౌన్ : మానవ హక్కుల పరిరక్షణకు తమ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు ఎస్ గంగన్న, ముత్యాల ప్రసాద్ రావు, ఫణిరావు, ఎం శ్రీనివాసులు, జి. శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ రెవెన్యూ, పోలీస్ సమస్యలు ఏవైనా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు.

విద్వేష పాలనకు తొమ్మిదేళ్లు : కాంగ్రెస్

ప్రజాశక్తి - కడప



మాట్లాడుతున్న మహ్మద్ అలీఖాన్

ప్రధాని నరేంద్ర మోడీ విద్వేష పరిపాలనకు 9 ఏళ్లు పూర్తయిందని, ఇది దేశ దౌర్భాగ్యానికి నిదర్శనమని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ పేర్కొన్నారు. కడప కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశాన్ని సమూలంగా సర్వనాశనం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల విద్వేష పరిపాలనను కొనసా గించారని ఆరోపించారు. మోడీ పరిపాలనలో దేశ ఆర్థిక సంపద ఆవిరైపోయిందని విమర్శించారు. రూ. లక్షల కోట్లలో ప్రజాధనం దుర్వినియోగం చేశారన్నారు. ప్రజలు అధిక ధరలతో బతకలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. మరోవైపు హిందూ ,ముస్లిం అంటూ భారతదేశ సమాజాన్ని విడగొట్టి తద్వారా అధికారం నిలబెట్టుకునేందుకు దేశ పౌరులను బలి చేస్తున్నారని ఆరోపించారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి అవకాశం ఇవ్వకపోవడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరి ప్రసాద్, ప్రొద్దుటూరు కాంగ్రెస్ నేత ఖాదర్ బాషా పాల్గొన్నారు.

'కాస్మోస్ ఎయిర్ ప్రొడక్ట్స్'అత్యున్నత స్థాయికి ఎదగాలి

కడప అర్బన్ : 'కాస్మోస్ ఎయిర్ ప్రొడక్ట్స్' కంపెనీ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా ఆకాంక్షించారు. శనివారం నగర శివార్లలోని పుట్లంపల్లి ఎపిఐఐసి ఎస్టేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'కాస్మోస్ ఎయిర్ ప్రొడక్ట్స్' యూనిట్‌ను స్థానిక మేయర్ సురేష్ బాబు, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, ఎపిఎస్ ఆర్‌టిసి చైర్మన్ మల్లికార్జున రెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరానికి చెందిన హఫీజుల్లా, శుబ్రతుల్లా వ్యాపార రంగంలో మరో యూనిట్ ను విస్తరించడం సంతోషకంచదగ్గ విషయం అన్నారు.

మహిళా హక్కులను బలోపేతం చేసుకోవాలి

కడప అర్బన్ : వివక్ష, హింస నుంచి విముక్తి కోసం మహిళలు తమ హక్కులను బలోపేతం చేసుకోవాలని వర్నిక్లబ్‌కు చెందిన పద్మినికుమార్, పద్మ పేర్కొన్నారు. మహిళల ఆరోగ్యం, అంతర్జాతీయ కార్యాచరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం మహిళల ఆరోగ్యం కార్యాచరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మహిళా తమ హక్కులపై అవగాహన కల్గి ఉండాలన్నారు. కార్య నిర్వాహక సిబ్బందిని కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి అభినందించారు.

జెవికె-4లో ప్రతి ఉద్యోగీ భాగస్వామి కావాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

జెవికె-4 ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి అందించేందుకు జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్షలో ప్రతి ఒక్కరూ భాగస్వాములని రాష్ట్ర పరిశీలకులు అల్లం సత్యానారాయణ సూచించారు. శనివారం ఎంఇఒ పాలెం నారాయణ పరిధిలోని కడప మండల స్టాక్ పాయింట్ సిఎస్ఐ హై స్కూల్‌లో ఆయన యూనిఫామ్ క్వాలిటీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ ప్రతి ఏడాది విద్యార్థికి జెవికె అందించే లక్ష్యంగా పని చేస్తుందని పేర్కొన్నారు. సమగ్ర శిక్షణ పరిధిలో పని చేస్తున్న ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్లు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, పార్ట్‌టైం ఇన్‌స్పెక్టర్లు, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ టీచర్లు భాగస్వాములుగా పని చేయాలని ఆదేశించారు. ఎంఇఒ అవసర నిమిత్తం తమ పరిధిలోని ఉద్యోగులకు జెవికె-4 సకాంలో విద్యార్థులకు అందించేందుకు క్వాలిటీ కంట్రోల్ టీం ద్వారా పర్యవేక్షించాలని సూచించారు. పాఠశాల ప్రారంభోత్సవానికి జెవికె-4 అందించే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష సిఎంఒ మిట్ట కేశవరెడ్డి, ఎసిఎంఒ దశరథరామిరెడ్డి, మండల సిఆర్‌పిలు, సిబ్బంది పాల్గొన్నారు.

వైవీయూలో విసి తనిఖీలు

కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం విసి ఆచార్య చింతా సుధాకర్ విశ్వవిద్యాలయంలోని పలు శాఖలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిపాలన భవనంలో ఉన్న ఎస్టాబ్లిష్మెంట్, అకడమిక్, ఫైనాన్స్, డెవలప్మెంట్ విభాగాలను, లీగల్ సెల్ ను పరిశీలించారు. ఉద్యోగుల హాజరు, వారి విధులకు సంబంధించిన రికార్డులను చూశారు. ఈ- ఫైలింగ్ ను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ వారి బాధ్యతలను కర్తవ్యదీక్షతో నిర్వర్తించాలన్నారు.

ఎంటిఎఫ్ అధ్వర్యంలో అన్నదానం

పోరుమామిళ్ల టౌన్ : ఎంటిఎఫ్ క్యాంటీన్ వద్ద శనివారం కడప పద్మప్రియ స్టూడియోస్ అధినేత కారపురెడ్డి చంద్రారెడ్డి తల్లి కీర్తిశేషులు జయమ్మ జ్ఞాపకార్థం శనివారం అన్నదానం చేర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో నిరంతరం ఎంటిఎఫ్ క్యాంటీన్ వద్ద పేదలకు భోజన సదుపాయం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల ఫొటో స్టూడియో యూనియన్ ప్రతినిధులు ప్రగతి శ్రీనివాస్, శ్రీకాంత్, నాగరాజురావు, మురళి తదితరులు పాల్గొని పేద ప్రజలకు భోజనాలు వడ్డించారు.

మహానాడులో బద్వేల్ టిడిపి యువ నాయకులు

పోరుమామిళ్ల టౌన్ : రాజమండ్రిలో శనివారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు బద్వేల్ నియోజకవర్గం టిడిపి నాయకులు పాల్గొన్నారు. టిడిపి యువ నాయకుడు చెరుకూరి రవి, పోరుమామిళ్ల మాజీ వైస్ చైర్మన్ గడ్డం వెంకటేశ్వర్లు, చెన్ను, వెంకటరమణ, అనిల్‌యాదవ్ పాల్గొన్నారు.



మహానాడులో పాల్గొన్న బద్వేల్ టిడిపి యువ నాయకులు

పేదలను ఆదుకోవాలి

కడప అర్బన్ : పేదలను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని మౌలానా ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు షేక్.అబ్దుల్ షబ్బీర్ అన్నారు. శనివారం సొసైటీ ఆధ్వర్యంలో పండ్లు, మజ్జిగ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ పేదలను ఆదుకుని వారికి చేయూతనివ్వాలని కోరారు. తండ్రి రాయల్ రషీద్ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఆదరణ నిరాశ్రయుల వసతి గృహంలో పండ్లు, మజ్జిగ బాటిల్స్ అందజేశారు.

మొక్కుబడి!

ప్రజా'దృష్టి'

జడ్పీ, డిఆర్‌సి సమావేశాలు మొక్కుబడిని తలపించడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లా ఎదుర్కొంటున్న సమస్యలను కూలంకషంగా చర్చించి సముచిత నిర్ణయాలు చేయాల్సి ఉంది. ఇటువంటి కీలక సమావేశాలను కేవలం ఐదు గంటల్లోపే మమ అనిపించడం విస్మయాన్ని కలిగిస్తోంది. దీనిపై తాజా జడ్పీ సమావేశంలో ఓ స్థానిక ప్రజాప్రతినిధి తమ ప్రాంత ప్రజల సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చించాలని పట్టుబట్టడం అందరి దృష్టినీ ఆకర్షించింది. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి ఇలా స్పందించడమంటే జడ్పీ, డిఆర్‌సి సమావేశాల నిర్వహణ ఎంత అధ్వానంగా సాగుతుందో అర్థం చేసుకోవాలి. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎంఎల్‌సిలకు ప్రజల సమస్యలకు మించిన పనులేమిటో తెలియాల్సి ఉంది. ఒక వేళ అంతటి కాంట్రాక్టులు, వ్యాపారాలే కావాలనుకుంటే కాంట్రాక్టర్లు, వ్యాపారవేత్తలుగా మారితే బాగుంటుందనడం సబబుగా ఉంటుందేమో నాయకత్వాలు ఆలోచించుకోవాలి. ఇటువంటి వ్యాపాకాలు ఎక్కువగా ఉంటే గైర్హాజరైతే సరిపోతుంది. కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశంలో సమగ్రంగా చర్చించుకునే అవకాశం ఉంటుంది. జడ్పీ, డిఆర్‌సి సమావేశాలకు ఇన్‌ఛార్జి మంత్రి హాజరు కావాలనే పేరుతో సమావేశాల సమయాన్ని కుదిస్తున్నారా, లేక జిల్లా పరిషత్ పాలక వర్గానికి చిత్తశుద్ధి కొరవడిన ఫలితంగా కుదింపులకు పాల్పడుతున్నారా అనేది వెల్లడి కావాల్సి ఉంది. జిల్లా పరిషత్ పాలకవర్గం ఏర్పడిన అనంతరం రెండు, మూడు సమావేశాలు మినహా మిగిలిన సమావేశాలన్నింటినీ అరకొరగా నిర్వహించారు. ప్రధాన ప్రతిపక్షం కూడా పూర్తిస్థాయిలో జిల్లా పరిషత్, డిఆర్‌సి సమావేశాలను నిర్వహించాలని పట్టుబట్టిన దాఖలా ల్లేవు. ప్రతిపక్ష టిడిపి నుంచి ఒక్కరే సభ్యులు ఉన్న నేపథ్యంలో వారి కేమీ పట్టని వ్యవహారంగా మారింది. జిల్లా వ్యవసాధారిత ప్రాంతం. ఇటువంటి ప్రాంతంలో వ్యవసాయానికి సంబంధించిన సమస్యలను లోతుగా చర్చించి నిర్ణయాలు, తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపించడం గురుతరమైన బాధ్యత. ఇటువంటి బాధ్యతను విస్మరించడం హేయనీయం. జిల్లాలో సాగు విస్తీర్ణం, ఎరువులు, విత్తనాలు, పురు గుమందుల లభ్యత, అకాల వర్షాల ధాటికి వాటిల్లిన నష్టానికి పరి హారం అందజేయడం వంటి అంశాలపై దృష్టి సారించాల్సి ఉంది. ప్రతిపక్ష టిడిపి ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి అకాల వర్షం ధాటికి దెబ్బ తిన్న పంటలకు నష్ట పరిహారాన్ని ప్రస్తావించడం, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పరిష్కరిస్తామని హామీనివ్వడం వరకు పరిమితం కావడం కనిపించింది. జిల్లాలో ఏఏ ప్రాంతాల్లో ఏమేరకు నష్టం వాటిల్లింది. రెన్యూమరేషన్ ఎలా సాగుతోంది, ఎప్పటికి పరిహారం అందించే అవకాశం ఉంది. నష్టపోతున్న పండ్లతోటల రైతులకు భరోసా కలిగించే ప్రయత్నం చేయడం వంటి చర్యలకు ఉపక్రమించకపోవడం గమ నార్హం. జిల్లాకు వరప్రదాయినిగా చెప్పుకుంటున్న కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, జిల్లాలోని 15 ప్రాజెక్టుల పురోగతి ఎలా ఉంది. పనుల వేగవంతానికి తీసుకోవాల్సిన చర్చలేమిటి, అన్నమయ్య, పింఛా, దిగువ సగిలేరు ప్రాజెక్టు పనుల పురోగతి ఎలా ఉంది. రానున్న వర్షాకాలంలో ఇరిగేషన్ ఇంజినీర్లు ప్రాజెక్టుల సందర్శన చేయించడం వంటి ముందుచూపును నాయకత్వం కలిగి ఉండాల్సి ఉంది. ఇటువంటి వాతావరణంలో డిఆర్‌సి సమావేశాలను ప్రయివేటు సమావేశాలుగా మార్చారు. మీడియాకు అనుమతి ఉండటం లేదు. దేశ రక్షణ వంటి ప్రత్యేక సందర్భాల్లో మీడియాను అనుమతించకపోవ డాన్ని అర్థం చేసు కోవచ్చు. కరువు జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై సాగే చర్చకు మీడియాను అనుమతించక పోవడం విడ్డూరమనే చెప్పాలి. ఎన్నడూ లేని సరికొత్త సంప్రదాయాన్ని వైసిపి సర్కారు అవలంబించడం గమనార్హం.

- ప్రజాశక్తి - కడపప్రతినిధి

అందుబాటులోకి చలివేంద్రం

- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - ముద్దనూరు

స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌పి ఆదేశాల మేరకు పోలీసులు చలి వేంద్రం ఏర్పాటు చేశారు. ప్రారంభం రోజు మినహా చలి వేంద్రం నిర్వాహణ గాలికి వదిలేశారు. ఆ విషయాన్ని శనివారం 'ప్రజాశక్తి' పత్రికలో 'చలివేంద్రం నిర్వహణ గాలికి' అనే కథనం ప్రచురితమైంది. ఇందుకు పోలీసు అధికారులు స్పందించి చలి వేంద్రంలోని కుండల్లో నీరు నింపి, గ్లాసులు పెట్టారు. చలివేంద్రం ఏర్పాటుపై ప్రజలు, బాటసారులు, ఫిర్యాదుదారులు హర్షం వ్యక్తం చేశారు.



బానల్లో నీరుపోసి ఏర్పాటు చేసిన గ్లాసులు

చిన్నారులకు టీకాలే ఆరోగ్య రక్ష

ప్రజాశక్తి - ఖాజీపేట

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఖాదర్‌వలి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పుల్లూరు సచివాలయం పరిధిలోని సర్వర్‌ఖాన్‌పేట అంగన్వాడీ కేంద్రంలో జరిగిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఖాదర్‌వలి, మండల వైద్యాధికారి డాక్టర్ ఎస్.ముబీన్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. చిన్నారులకు అందుతున్న టీకా సేవలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆరోగ్య కార్యకర్తలు టిబి, మలేరియా, న్యూమోనియా, ఎలర్జీ కేసులపై సూపర్‌వైజర్లను అడిగి తెలుసుకున్నారు. వడదెబ్బపై అవగాహన సదస్సులు పెట్టి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య శాఖ అధికారి వెంట ఎపిడమిక్ సెల్ ఇన్‌చార్జి కెవిఎన్ ప్రసాద్, మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య, బి.నాగభూషణం, ఎల్‌డి కంప్యూటర్ ఉదయ్‌కుమార్, ఎఎన్ఎం శాంతమ్మ పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలి


సేవలపై అడిగి తెలుసుకుంటున్న ఖాదర్‌వలి

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఖాదర్‌వలి సూచించారు. మండల పరిధిలోని మిడుతూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. స్థానిక వైద్యాధికారి డాక్టర్ నుమన్‌తో ఆయన చర్చిస్తూ ఆస్పత్రి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులు, టిబి రోగులకు సంబంధించి అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్య విస్తరణ అధికారి పెంచల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

నవయుగ వైతాళికుడు, సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం అని ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు గండి సునీల్‌కుమార్, రెబ్బ నరసింహులు తెలిపారు. కందుకూరి వీరేశలింగం వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక ప్రభుత్వ వైద్యశాల వద్ద ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం సేవ అనుసరణీయం మహిళా అభ్యున్నతికి చేశారన్నారు. స్త్రీ విద్యను ప్రోత్సాహం చారన్నారు. వితంతు వివాహం కోసం ఆనాడు పోరాడారని కొనియాడారన్నారు. కార్యక్రమంలో నాయకులు రాహుల్, బాలు, జయేష్‌రంజన్, త్రిలేష్ వరుణ్ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : మహిళాభివృద్ధి, మహిళా సాధికారతలే కందుకూరి వీరేశలింగానికి నిజమైన నివాళి అని అదనపు రేంజ్ అధికారి హేమాంజలి అన్నారు. జనవిజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యంలో శనివారం కందుకూరి వీరేశలింగం వర్ధంతి కార్యక్రమాన్ని సమత నాయకులు అక్షయ ఆధ్వర్యంలో నిర్వహించారు. కందుకూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిరాఫీ చెస్ గంగాధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, గౌరవసలహాదారు సూర్యనారాయణరెడ్డి, పాట్రన్స్ మధుసూధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీత పాల్గొన్నారు.

వైసిపిలో వంద కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - పెద్దముడియం

మండలంలోని జంగాలపల్లి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శనివారం వంద కుటుంబాలు వైసిపిలో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనలో జరిగే అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి గ్రామంలోని అన్నివర్గాల వారు కలిపి దాదాపు వంద కుటుంబాలు వైసిపిలో చేరాయన్నారు. ఎమ్మెల్యే మూలే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కులమత వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలో ఎంతో మందికి లబ్ధి చేకూరుతోందన్నారు. ప్రతి క్షణం ప్రజల అభివృద్ధే ధ్యేయంగా తామిద్దరం కలిసి పని చేస్తామని పేర్కొన్నారు. మళ్లీ వైసిపి అధికారమే ధ్యేయంగా పని చేయాలని పార్టీలోకి చేరిన నాయకులకు సూచించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సమక్షంలో పార్టీ కండువా వేసుకుని వైసిపిలో చేరడం చాలా ఆనందంగా ఉందంటూ వారు రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ముద్దనూరు ఎంపిపి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపిపి మునిరాజారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


పార్టీలో చేరినవారితో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

హామీల అమలే లక్ష్యంగా పాలన : సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు : హామీలే అమలే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం పనిచేసిందని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. ఈ నాలుగేళ్ల ప్రజలకు ఇచ్చిన హామీలను అమలే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేశారన్నారు. మండలంలోని అంబవరం గ్రామ పంచాయితీలో శనివారం గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని ఎమ్మెల్యే వివరించారు. స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తేగా ఆయన వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, రమణ, నాయక్, మండల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ఆటోను ఢీకొన్న కారు : మహిళ మృతి

- 18 మందికి గాయాలు, ముగ్గురి పరిస్థితి విషమం

ప్రజాశక్తి - దువ్వూరు

మండల పరిధిలోని కాన గూడూరు సమీపంలో శనివారం మధ్యాహ్నం కారు ఆటలోను ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా, 18 మందికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. నంద్యాల జిల్లా చాగల మర్రి మండలం గొడిగనూరు గ్రామానికి చెందిన కూలీలు పనుల కోసం దువ్వూరు మం డలం బుక్కాయపల్లె గ్రామా నికి వచ్చి వెళు తుండగా.. రంగారెడ్డి జిల్లా అముగల్ గ్రామానికి చెందిన వారు తిరుమల నుంచి తిరిగి వెళుతుండగా ఈప్రమాదం చోటుచేసుకుంది. ఆటోను కారు వెనుక వైపు ఢీకొనడంతో ఎగిరి పొలంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో దూదేకుల సుబ్బమ్మ (45) మృతి చెందింది. గాయపడిన వారిని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి, నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ హాస్పిటల్ కు తరలించారు. వీరిలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండడంతో మేరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు. దువ్వూరు ఎఎస్ఐ శ్రీనివాసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పొలంలో ఎగిరిపడిన ఆటో, మృతి చెందిన దూదేకుల సుబ్బమ్మ

దిగుబడి తగ్గినా.. రైతుకు లాభాలు

- గిడ్డంగులు ఏర్పాటు చేస్తే మరింత పెరగనున్న నిమ్మ సాగు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్


నిమ్మ తోట


మార్కెట్లో నిమ్మకాయలు

నిమ్మ కాయల దిగుబడి తగ్గినా.. వాటి ధరలు ఆశాజనకంగా ఉండడంతో రైతులు లాభాలను చూస్తున్నారు. అయితే నిమ్మకాయలను నిల్వ చేసుకునేందుకు గిడ్డంగులు నిర్మిస్తే సాగు విస్తీర్ణం కూడా పెరుగుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. వేసవి సీజన్‌లో నిమ్మకాయల వినియోగం ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం నిమ్మకాయల దిగుబడి తగ్గడంతో ధర అమాంతం పెరిగిపోయింది. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా నిమ్మ దిగుబడి తగ్గింది. ఈ నేపథ్యంలో నిమ్మకాయలు సామాన్యుడికి దూరమయ్యే పరిస్థితి నెలకొంది. బహిరంగ మార్కెట్లో గతంలో రూ.10 డజను నిమ్మకాయలు వరకు ఇచ్చేవారు. ప్రస్తుతం రూ.10 పెట్టిన అయితే రెండు లేదా మూడు.. చిన్నవి అయితే నాలుగు ఇస్తున్నారు. వేసవికాలం వచ్చిందంటే చాలు నిమ్మకు మంచి డిమాండ్ ఉంటోంది. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో నిమ్మ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. నిమ్మలో అధిక శాతం విటమిన్ సి ఉంటుంది. ఎండ తాపం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అందుకే నిమ్మతో చేసిన ద్రావణాలను అందరూ ఇష్టపడతారు. ముఖ్యంగా వేసవి కాలంలో నిమ్మరసాన్ని ప్రజలు ఎక్కువగా మజ్జిగ, షరబత్‌లో వాడుతారు. మార్కెట్లో పెద్ద సైజు నిమ్మకాయలను అధిక ధరకు విక్రయిస్తుంటారు. జిల్లా వ్యాప్తంగా రైతులు నిమ్మ పంటను 940 హెక్టార్లలో సాగు చేస్తున్నారు. పులివెందుల నియోజకవర్గంలో 240 హెక్టార్లలో సాగులో ఉంది. మార్కెటింగ్ సౌకర్యం లేక నిమ్మ సాగుపై రైతులు ఆసక్తి చూపడంలేదు. వేంపల్లిలో మాత్రమే నిమ్మకాయల వ్యాపారులు ఉన్నారు. మార్కెట్‌లో నిమ్మకాయలను కిలో సుమారు రూ.100 నుంచి రూ.130 వరకు అమ్ముతున్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు దిగుబడి సరిగాలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలకు పంటలు బాగా దెబ్బతిన్నాయని రైతులు చెబుతున్నారు. నిమ్మ ధరలు పెరగడంతో కొంత మేర రైతుల్లో ఆనందం కనిపిస్తోంది. మరో రెండు నెలల వరకు మార్కెట్‌లో నిమ్మకు డిమాండ్ ఇలానే కొనసాగుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. రోజురోజుకూ నిమ్మ ధరలు పెరుగుతున్నాయి. కరోనా ప్రభావం తగ్గడంతో ఎగుమతులు భారీగా పెరిగాయి. పైగా వేసవి గిరాకీ కూడా తోడవడంతో నమ్మిన విధంగా నిమ్మ ధరలు పెరిగిపోయాయి. రెండు నెలల కిందట కిలో రూ.15 నుంచి రూ.20 ధర ఉండేది. ఏకంగా రూ.130 చేరుకుంది. ఒక దశలో కిలో రూ.210కు చేరిందంటే నిమ్మ మార్కెట్ ఎంత జోరుగా ఉందో అర్థమవుతుంది. ప్రస్తుతం నిమ్మకాయ యాపిల్ ధరతో పోటీ పడుతోంది. దేశీయ మార్కెట్‌లో ప్రస్తుతం రూ.130 నుంచి రూ.180 వరకు పలుకుతోంది. రెండు నెలల నుంచి నిమ్మకు మంచి గిరాకీ రావడంతో నష్టల్లో ఉన్న కౌలు రైతులు, నిమ్మ సాగు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భారీగా నిమ్మ తోటలు సాగు చేసిన రైతులు వ్యాపారులతో మాట్లాడుకుని నేరుగా మద్రాసు, విజయవాడ, తెనాలి, హైదరాబాదు, బెంగుళూరు, జైపూర్, మహారాష్ట్ర మార్కెట్లకు నిమ్మకాయలను ఎగుమతి చేస్తున్నారు. మార్చ్ నుంచి భూగర్భ జలాలు పెరగడంతో వ్యవసాయ బోరు బావులకు నీరు చేరింది. దీంతో రైతులు మళ్లీ భారీగా తోటలు సాగు చేశారు. మొదట్లో కాయ సమయంలో గిట్టు బాటు ధర లేకపోయినా, ప్రస్తుతం ధర రోజు రోజుకూ పెరుగుతోంది. ప్రస్తుతం నిమ్మ ధర నాణ్యతను బట్టి కిలో రూ.100 రూ.180 వరకు ఉంది.

గిడ్డంగులు ఏర్పాటు చేయాలి

నాలుగు ఎకరాలలో నిమ్మ సాగు చేశాను. దిగుబడి లేని కారణంగా మంచి ధర ఉన్నా లాభాలు పొందలేకపోతున్నాను. గిడ్డంగులను ఏర్పాటు చేస్తే నిమ్మ సాగు చేయడానికి రైతులు ముందుకు వస్తారు. అకాల వర్షాల వల్ల ఈ ఏడాది దిగుబడి పూర్తిగా తగ్గింది. ప్రభుత్వం నిమ్మ రైతులను క్రాప్ ఆధారంగా కాకుండా బీమా సౌకర్యం కల్పిస్తే మేలు జరుగుతుంది.

- వెన్నపూస రాజకుల్లారెడ్డి, లింగాల మండలం

రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యం


లోకేష్ పాదయాత్రలో వెంకటేశ్వరరెడ్డి, మనోహర్ రెడ్డి, భూపేష్‌రెడ్డి (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

టిడిపితోనే రాష్ట్రాభివీద్ధి సాధ్యమవుతుందని టిడిపి నేత టి.వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. పెద్దముడియం మండలం నెమల్లదిన్నె గ్రామ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, ఆయన తనయుడు మనోహన్‌రెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం యాత్ర తమ గ్రామం మీద జమ్మలమడుగుకు వెళ్లడం చాలా సంతోషంగా ఉందన్నారు. యువగళం పాదయాత్ర 109వ రోజు నెమల్లదిన్నె గ్రామానికి రాగానే 1400 కిలోమీటర్లు కావడం, ఇక్కడ ఆయన గుర్తుగా శిలాఫలకం వేసి, నెమలిదిన్నె శిలాఫలకం చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు చిహ్నంగా ఉంటుందని చెప్పడంతోనే ఈ ప్రాంతం, గండికోట ముంపువాసుల పునరావాస కేంద్రాల అభివృద్ధి చేయాలని తలంపు లోకేష్‌కు ఉన్నట్లు. లోకేష్ యువగళం పాదయాత్ర ఇటు జమ్మలమడుగులో భూపేష్‌రెడ్డి ఎమ్మెల్యేగా అటు రాష్ట్రంలో టిడిపి గెలుపుకు, మరోసారి రాష్ట్రాభివృద్ధికి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేయడంలో కీలకపాత్ర ఉత్తుతుందని భావిస్తున్నామన్నారు. ప్రజలు కూడా నారా లోకేష్ యాత్రకు బ్రహ్మ రథం పడుతున్నారన్నారు. రాజోలి ప్రాజెక్టును 2.9టిఎంసి సామర్ధ్యంతో టిడిపి ప్రభుత్వం మాత్రమే నిర్మించగలదని గట్టిగా నమ్ముతున్నామన్నారు. అలాగే రూ.18 లక్షలు నిర్వాసితులకు ఇస్తారని కోరుతున్నామన్నారు. మాతోపాటు గ్రామంలోని టి.వెంకటసుబ్బారెడ్డి, టి.చిన్నపురెడ్డి, పి.నారాయణరెడ్డి, జి.రవీంద్రారెడ్డి, జి.కరుణాకర్‌రెడ్డి, ఎల్.వెంకటేశ్వరరెడ్డి, డి.పుల్లయ్యలు తదితరులు కలిసి భూపేష్‌రెడ్డి గెలుపులో, టిడిపి అధికారం రావడం కోసం కృషి చేస్తామన్నారు.

పండిట్ నెహ్రూ గొప్ప దార్శనికుడు

వేంపల్లె : భారతరత్న, భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గొప్ప దార్శనికుడని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం పండిట్ నెహ్రూ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి తులసిరెడ్డి నివాళులర్పించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ నెహ్రూ ధనవంతుల కుటుంబంలో పుట్టినప్పటికి జైలు జీవితాన్ని గడిపిన స్వతంత్ర సమర యోధుడు, దేశ భక్తుడు అన్నారు. దేశ తొలి ప్రధానిగా 17ఏళ్ల దేశాన్ని పరిపాలించిన పరిపాలనాధక్షుడు, నవభారత నిర్మాత అన్నారు. అలాగే కందుకూరి వీరేశలింగం పంతులు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కూడా నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, అమర్, సుబ్బరాయుడు, శివ, నాగార్జున, చెన్నకేశవ, రాఘవయ్య పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

పులివెందుల టౌన్ : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే, ఎంతటి వారిపైనైనా కఠిన చర్యలు తీసుకుంటామని పులివెందుల డిఎస్పి వినోద్ కుమార్ హెచ్చ రించారు. శనివారం సాయంత్రం స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్‌లో జూదం, క్రికెట్ బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్, జూదం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు గ్రామ బహిష్కరణ ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ సిఐ రాజు, ఎస్ఐ హుస్సేన్, పోలీసులు పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకంతో ఆదాయం

పులివెందుల టౌన్ : తేనెటీగల పెంపకం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక ఆదాయాన్ని పొందవచ్చని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఆహార విజ్ఞాన, సాంకేతిక కళాశాల పులివెందులలో శనివారం తేనెటీగల పెంపకంపై శనివారం ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆహార విజ్ఞాన, సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంఎస్ బేగ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో తేనెటీగల పెంపకం చేపట్టవచ్చన్నారు. శిక్షణ నిపుణులు డాక్టర్ శిల్పకళ, రైతు ఎంఎస్ రాజు తేనెటీగల పెంపకంలోని సాంకేతికత, యాజమాన్యంలో మెలకువలు వివరించారు. భోజనాంతరం బాక్సులలో తేనెటీగలను స్వయంగా చూపించి, తేనె ఎలా సేకరించాలో క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో దాదాపు 50 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఎల్ ఏడుకొండలు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం.. విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - దువ్వూరు



మండలంలో శనివారం సాయంత్రం వీచిన గాలులకు, వానకు గుడిపాడు, భీమునిపాడు, అన్నవు శా గ్రన్తులవల్లె, బుక్కయ్యపల్లె గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశామని ట్రాన్స్‌కో ఎఇ వీరారెడ్డి తెలిపారు. వీచిన గాలులకు పొలాల్లో కరెంటు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు పడిపోయాయని తెలిపారు. గతంలో వీచిన గాలివానకు దాదాపుగా 75 స్తంభాలు విరిగి పోవడంతో, వాటిని మర మ్మత్తులు చేసేలోగా మళ్లీ పడిపోయాయని తెలిపారు

వేలంలో రూ.4.35 లక్షల ఆదాయం

వేంపల్లె : శ్రీవృషభాచలేశ్వరస్వామి దేవస్థానానికి వేలం పాటల ద్వారా రూ.4.35లక్షలు ఆదాయం వచ్చినట్లు ఇఒ శ్రీధర్, చైర్మన్ వెంకటేష్ పేర్కొన్నారు. స్థానిక దేవస్థానం ఆవరణలో శనివారం కళ్యాణ మండపం, వంటశాలకు సంబంధించి రెండేళ్లకుగానూ దేవదాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. రాజేష్‌కుమార్ అనే వ్యక్తి రూ.4.35 లక్షలకు హెచ్చు వేలం పాట పాడారు. పర్యవేక్షణ అధికారి మారుతిప్రసాద్, పాలకవర్గం సభ్యులు అరవింద్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిలమకూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాల

ఎర్రగుంట్ల : మండలంలోని చిలమకూరు గ్రామంలో బాలికల జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం నుండి అనుమతులు అందాయని కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్ శనివారం తెలిపారు. చిలమకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో ఎంపిసి గ్రూపులలో చేరుటకు బాలికలకు అడ్మిషన్లు ప్రారంభించామన్నారు. సిబ్బందిని కూడా పూర్తిస్థాయిలో నియమించినట్లు తెలిపారు.

Before the Deputy Registrar of Chits/Arbitrator: Chittoor

I.A.No. 7/2022, A.R.C.No.124/2021

M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Tirupati
Rep by its Manager/Foreman ..Disputant

V/s

Mr. M.Sivaiah & Others ...Opponents

Notice to Opponent No.4 in I.A. & Dispute

4) Jabbireddy Madhusudhana Reddy, S/o J.Jayarami Reddy, a/a 55 Years, D.No. 10/7, Obulavaripalli Village & Mdl. Y.S.R. Kadapa Dist.,

Please take notice that the above Dispute is posted to 27.06.2023 for your appearance before the above said Honourable District Registrar/Arbitrator office, Chittoor at 10.30 A.M. either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence, as exparte.

Hg Date: 27.06.2023

K.RAMESH BABU
Advocate, Tirupati.
Cell: 94400 95932

Before the Deputy Registrar of Chits/Arbitrator: Chittoor

I.A.No. 2/2022, A.R.C.No.126/2021

M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Tirupati
Rep by its Manager/Foreman ..Disputant

V/s

Mr. L.Vamsi Krishna Reddy & Others ...Opponents

Notice to Opponents 1 & 8 in I.A. & Notice to Opponent No.4 in Dispute

1) Lakkireddy Vamsikrishna Reddy, S/o L.Ramachandra Reddy, a/a 47 years, H.No. 9-164, Dr. Sugunamma Street, Rly.Kodur, Y.S.R. Kadapa Dist., (H.No.2-20, Choppavaripalli, Nagavaram post, Chitvel Mdl., YSR Kadapa Dist.,)

4) Rasetty Rani,W/o B.Chengalrayulu, a/a 56 Years, H.No.3-4, Upstairs, Jeevakona Road, Sathyanarayanapuram, Karakambadi Road, Tirupati, Ctr Dist.,

8) Bangarugari Thyagaraju, S/o B.Subramanyam, a/a 54 Years, H.No.1-168, Patha Bazaar Street, Rly.Kodur, YSR Kadapa Dist., (H.No.1-77, Patha Bazaar Street, Rly.Kodur., YSR Kadapa Dist.,)

Please take notice that the above Dispute is posted to 27.06.2023 for your appearance before the above said Honourable District Registrar/Arbitrator office, Chittoor at 10.30 A.M. either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence, as exparte.

Hg Date: 27.06.2023

K.RAMESH BABU
Advocate, Tirupati. Cell: 94400 95932

Before the Deputy Registrar of Chits/Arbitrator: Chittoor

I.A.No. 1/2022, A.R.C.No.122/2021

M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Tirupati
Rep by its Manager/Foreman ..Disputant

V/s

Mr. M.Sowjanya & Others ...Opponents

Notice to Opponent No.3 in I.A. & Dispute

3) Jabbireddy Madhusudhana Reddy, S/o J.Jayarami Reddy, a/a 55 Years, D.No. 10/7, Obulavaripalli Village & Mdl. Y.S.R. Kadapa Dist.,

Please take notice that the above Dispute is posted to 27.06.2023 for your appearance before the above said Honourable District Registrar/Arbitrator office, Chittoor at 10.30 A.M. either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence, as exparte.

Hg Date: 27.06.2023

K.RAMESH BABU
Advocate, Tirupati.
Cell: 94400 95932

రాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S.No. 33/2021

జింకా రవి, వయస్సు 55 సం॥లు, S/o పెద్దసుబ్బన్న, R/o. D.No.2/115, దొరసానిపల్లె గ్రా॥, ప్రొద్దుటూరు మం॥, వైఎస్ఆర్ జిల్లా. ...వాది

V/s

జింకా రాజశేఖర్, వయస్సు 54 సం॥లు, S/o పెద్దరామ సుబ్బన్న, R/o. D.No.8/39, శ్రీరాములపేట, శ్రీరామ్‌చిట్స్ లిమిటెడ్ ఎదురుగా, ప్రొద్దుటూరు గ్రా॥, ప్రొద్దుటూరు మం॥, వైఎస్ఆర్ జిల్లా. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్

పై కనిన వాది, ప్రతివాది అయిన మీపై స్పెసిఫిక్ పర్ఫార్మెన్స్ ఆఫ్ అగ్రిమెంటు కొరకు దావా నెం. O.S.No.33/2021 దాఖలు చేసినారు. ప్రతివాది అయిన మీయొక్క హాజరుకు గాను 14.6.2023 వ తేదీన వాయిదా వేసివున్నా రు. కావున ప్రతివాది అయిన మీరు స్వయంగాగాని, వకీలు ద్వారా కానీ రాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదుట 14.6.2023 ఉదయం 10.30 గంటలకు హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. అట్లు హాజరు కానిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడును.

//By Order of the Court//

B.SUBBA REDDY
వాదిపరం అడ్వకేట్,
ప్రొద్దుటూరు.

రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం దారుణం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్


మాట్లాడుతున్న సిపిఎం నాయకులు శివనారాయణ

నూతన పార్లమెంటు భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం రాజ్యాంగ వ్యతిరేక చర్య అని సిపిఎం జమ్మలమడుగు కార్యదర్శి శివనారాయణ తెలిపారు. స్థానిక ఎన్‌జిఒ హోంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉభయసభలకు అధిపతి రాష్ట్రపతి తప్ప, ప్రధాన మంత్రి కారన్నారు. రాష్ట్రపతిని విస్మరించి నూతన పార్లమెంటు భవనాన్ని ప్రధాన మంత్రి ప్రారంభించడం తగదన్నారు. రాజ్యాం గ, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యగా దేశంలోని 19 రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తూ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బహిష్కరించాయని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 79లో పార్లమెంటులోని ఉభయసభలను నడిపించేది రాష్ట్రపతే అని స్పష్టంగా రాసుకున్నామని తెలిపారు. ప్రధాన మంత్రి పార్లమెంటుకు నాయ కుడు కాదనేది తెలుసుకోవాలన్నారు. కేవలం అధికార పార్టీకి నాయకుడు మాత్రమేనని అన్నారు. గతంలో ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రారంభోత్సవాలు చేశారని చెప్పే బిజెపి నాయకులు ఇప్పుడు పార్లమెంటులో క్యాంటీన్ వంటివి ప్రారంభోత్సవం చేసుకోవచ్చన్నారు. రాజ్యాంగ అధిపతిని అగౌరపరిచే చర్యలను అందరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం నాయకులు కొండయ్య, పల్లా లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : రాజ్యాంగబద్ధమైన పదవిని ప్రదాని మోడీ అవమానించడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి నజీర్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొత్త పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం రాజ్యాంగ పదవిని అవమానించడమేనని పేర్కొన్నారు. ఇది అమర్యాదకర చర్యగా ఆయన తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తిని ఉల్లఘించడమేనన్నారు. డిల్లీ కొత్త పార్లమెంట్ భవన భూమిపూజ కార్యక్రమానికి అప్పటి రాష్ట్రపతి రామనాథ్ కోవింద్‌కు ఆహ్వానం లేదని, ఎందుకు పిలవలేదని నజీర్ ప్రశ్నించారు. రాష్ట్రపతి పదవిని అవమానిస్తూంటే ముఖ్యమంత్రి జగన్, ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు మోడీ ప్రాపకం కోసం పాకులాడడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు.

నేడు చుక్కల భూముల పత్రాలు పంపిణీ

చాపాడు : మండలంలోని 3,755 మంది రైతుల చుక్కల భూములకు సంబంధించిన తొలగింపు పత్రాలను ఆదివారం రైతులకు అందజేయనున్నట్లు తహశీల్దార్ సుభాని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చుక్కల భూముల మీద ఉన్న నిషేధం ఎత్తివేసిన విషయం తెలిసిందేనని, ఇందులో భాగంగా రైతులకు నిషేధం నుంచి తొలగిస్తున్నట్లు పత్రాలు పంపిణీ చేపడుతున్నామని తెలిపారు. స్థానిక వైఎస్ కళ్యాణమండపంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి హాజరవుతారని ఆయన తెలిపారు. 3,623 ఎకరాలు చుక్కల భూమికి సంబంధించి రైతులకు పత్రాలను అందజేయనున్నట్లు తహశీల్దార్ పేర్కొన్నారు. రైతులు హాజరై పత్రాలు పొందాలని ఆయన కోరారు.

సంపద కన్నా సంతృప్తి గొప్పది

ప్రొద్దుటూరు : సంపద కన్నా సంతృప్తి గొప్పదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. కొంత మంది వద్ద సంపద ఎంత ఉన్నా సంతృప్తి ఉండదని ఆయన వాలంటీర్లనుద్దేశించి పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం 'వాలంటీర్లకు వందనం' కార్యక్రమాన్ని నిర్వహించి, ఉత్తమ సేవలందించిన వారికి సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర అవార్డులతోపాటు రూ.10వేల నగదుతో సన్మానించారు. పట్టణ పరిధిలోని ఇరువురికి, గ్రామీణ పరిధిలోని మరో ఇరువురికి సేవావజ్ర అవార్డు, పట్టణ పరిధిలోని 8మందికి, గ్రామీణ పరిధిలోని 6 మందికి సేవారత్న, పట్టణ పరిధిలోని 742 మందికి, గ్రామీణ పరిధిలోని 560 మందికి సేవామిత్ర అవార్డును నగదుతో సన్మానించారు. చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మిదేవి, కమిషనర్ వెంకటరమణ పాల్గొన్నారు.

బాలికల జూనియర్ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం

ముద్దనూరు : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయని ప్రధానోపాధ్యాయులు సుధాకర్ తెలిపారు. ఆ మూనరే శనివారం ఆయన మాట్లాడుతూ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం గతేడాది బాలికల జూనియర్ కళాశాలను ప్రారంభించిందన్నారు. కళాశాలలో ఎంపిసి, బైపిసి కోర్సులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం నూతన అధ్యాపకులను నియమిం చిందన్నారు. పది ఉత్తీర్ణత సాధించిన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు ఫోన్ నంబర్ 97047 54165 సంప్రదించాలన్నారు.